నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 09, డిసెంబర్ 2023 | పేజీలు: 04



# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్ సీజ్..

## పేరుకు మాత్రమే ఆర్ఎంపిలు.. చేసేది ఎంబీబీఎస్ వైద్యం..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 8:**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలోని లింగాల రోడ్డులో ఉన్న చరిత సాయి ప్రైవేట్ ఆసుపత్రి పై జిల్లా చిన్న పిల్లల వైద్యాధికారి శుక్రవారం జిల్లా అధికారి డాక్టర్ రవికుమార్ సీజ్ చేసి కొరడా నిరూపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలో కొనసాగుతున్న చిన్నపిల్లల చరిత సాయి ఆస్పత్రి కేవీబి డాక్టర్ అప్పారావు పేరున 2021 డిసెంబర్ వరకు అనుమతి ఉందని, తదుపరి ఆసుపత్రి రెన్యువల్ చేసుకోకుండా అక్రమంగా ఆసుపత్రిని నడిపిస్తున్నారని అందుకు సీజ్ చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇలాగే కొనసాగిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొరడా ఝులిపించి శిక్షార్హులవుతారని అన్నారు. అంతకుముందు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని బాలల విభాగాన్ని పరిశీలించి చిన్నారులకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వారికి అవసరమైన సూచనలు, సలహాలు ఎలా అందించాలి, తక్షణమే ఎలాంటి వైద్యసేవలు అందించాలి తదితర అంశాలపై ఆరా తీశారు.

**సమయపాలన పాటించాలి..:** జిల్లా టీకాల వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ అచ్చంపేట వైద్య విద్వాన్ పరిషత్ లోని ఎస్ ఎన్ సి యూ (చిన్న పిల్లల పర్యవేక్షణ) కార్యాలయన్ని తనిఖీ చేసి అక్కడి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.విధులకు సమయపాలన తప్పక పాటించాలని ఆదేశించారు.పిల్లలకు పుట్టిన 24 గంటలలోపే "0" డోసు టీకాలు అనగా (%బ్రాం,దీజ+ ,నవజూ% "%దీ%") ఖచ్చితంగా ఇవ్వాలని గట్టిగా మందలించారు.ఈ కార్యక్రమములో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అశోక్ ప్రసాద్, హెల్త్ హెడ్యుకేటర్ శ్రీనివాసులు, హెడ్ నర్స్ మాణిక్యమ్మ, డీఈ ఓ పాషా, సిబ్బంది పాల్గొన్నారు.

---

## మహిళా లోకం తరపున ప్రత్యేక ధన్యవాదాలు

### కాంగ్రెస్ పదర మండల యువ నాయకురాలు రాత్లావత్ రుక్మిణి

**ఉమ్మడి అమ్రాబాద్ ప్రతినిధి, (నేటి ఫోకస్న్యూస్)-డిసెంబర్ 8:**

ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారెంటీలు మరియు ఎన్నికల్లో చెప్పిన మేనిఫెస్టోను రేవంతన్న సీఎం ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటగా ఆరు గ్యారెంటీ లపై సంతకం చేయడం జరిగినది మొదటగా మహిళలను ప్రధానంలో జరిగింది అందుకుగాను మహిళా లోకం తరపున రేవంతన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది అదేవిధంగా 6 గ్యారెంటీలో ఉన్న మొదట మహిళా చేయుత గ్యారెంటీ మైలావ్ ఉచిత బస్సు ప్రయాణాన్ని 9 వ తారీకు శనివారము మధ్యాహ్నం ఒకటి గంటల నుండి అమలులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణ ప్రజల ప్రభుత్వానికి మరియు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నగర మండల మహిళల తరపున ధన్యవాదాలు తెలపడం జరిగినది.



---



## దామోదర్ రాజనర్సింహకి మంత్రి పదవి రావడం పట్ల హర్షం

**ఉమ్మడి మెదక్ జిల్లా, (నేటి ఫోకస్న్యూస్)-భామిని రఘుపతి:**

సంగారెడ్డి జిల్లా అందోల్లు నుయోజికవర్గం రాయికోడ్ మండలము మహోమదుపూర్ గ్రామంలో దామోదర్ రాజనర్సింహకి మంత్రి పదవి రావడంతో సంతోషంతో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు సంగామెస్ ఉపాధ్యక్షుడు రాజు యువ నాయకుడు హిందూరి అనీల్ కుమార్ ఆరే వెంకట్ పాటిల్ ధనరాజ్ జగదీశ్వర్ బీమన్న శంకర్ సుధాకర్ పీరగొని ఈశ్వర్ కే.బాకన్న కే.సంగమేశ్వర్ పాల్గొన్నారు.